# చలో కోరుట్ల పద్మశాలి పోస్టర్ విడుదల



కొడిమ్యాల (జూలై 31/23) వాయిస్ టుడే: జగిత్యాల పట్టణ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సంఘాల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం 13 ఆగస్టు 2023 ఆదివారం నాడు కోరుట్లలో నిర్వహించే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభ గోడ ప్రతులను పద్మశాలి రాజకీయ యుద్ధభేరి ఆహ్వాన కమిటీ చైర్మన్ బస్వా లక్ష్మి నర్సయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బస్వా లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలిలు కుటుంబ సభ్యులతో కలిసి పద్మశాలి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు విజయవంతం చేద్దాం మన శక్తిని, ఐక్యతను చాటుదాం అని తెలిపారు. ఆత్మగౌరవ నినాదంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బి.సీ.లలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం, సమన్యాయం మచ్చుకైన లేదు. బి.సీ.లలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలకు పేద పద్మశాలీలకోసం ఒక్క పథకం లేదు. తెలంగాణ రాష్ట్రంలో అధికంగా ఉన్నా పద్మశాలీలు రాజకీయంగా అనగదొక్కడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే పద్మశాలి జనాభా ప్రకారం అసెంబ్లీలో 10 మందికి పైగా, కౌన్సిల్లో 5గురు, పార్లమెంటులో ముగ్గురు పద్మశాలీలకు స్థానాలు కల్పించాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలోనూ, మలిదశ ఉద్యమంలోనూ పద్మశాలీలు ఎనలేని త్యాగాలు చేశారు. ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తన క్యాబినేట్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిన పద్మశాలీలు గుజరాత్, అహ్మదాబాద్, సూరత్లలకు వలస వెళ్ళారు. మహారాష్ట్ర, షోలాపూర్, భీమండి, జాల్నా, సోలాపూర్, సూరత్, అహ్మద్నగర్, నాందేడ్ వంటి ప్రాంతాలకు లక్షలాది మంది పద్మశాలీలు వలస వెళ్ళారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎక్కువ త్యాగాలు చేసి అత్యధికంగా నష్టపోయిన కులం పద్మశాలీ కులం మాత్రమే. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అంటరానితనాన్ని రూపుమాపేందుకు పద్మశాలీలు రాజకీయంగా ఎదగడానికే ఈ రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహించడం జరుగుతుంది. అన్ని రోజులు రాజకీయ పార్టీలు పద్మశాలీలను ఓటు వేసే యంత్రాలుగా చూశాయి. నేతన్నల జీవితాలలో వెలుగులు నింపాలని, ప్రజాస్వామ్యంలో మన వాటా సాధించుకోవాలంటే మన ఓటు బ్యాంకు శక్తిని ప్రదర్శించి మనం రాజకీయంగా ఎదగాలి. అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సీట్లు, టికెట్లు కేటాయించాలి. ఆగస్టు 13న కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి అందరం కుటుంబ సభ్యులమంతా కదలి వెల్లుదాం. లక్షలాదిమందితో సభను విజయవంతం చేద్దాం. మన హక్కులు సాధించుకుందాం.రాబోయే తరాలకు మనం మార్గదర్శనం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు భోగ వెంకటేశ్వర్లు, రుద్ర శ్రీనివాస్, సాంబారి ప్రభాకర్ మరియు పట్టణ పద్మశాలి సేవా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుబత్తిని శ్రీనివాస్, తాటిపాముల వినోద్ మరియు జిల్లా కార్యవర్గం కొడిమ్యాల పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షులు చెన్న దేవేందర్, కార్యదర్శి కట్టెకోల రాజేంద్రప్రసాద్, కోశాధికారి గాలిపెల్లి రాజు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా ఎల్ఎంబి రాజేశ్వర్ పదవికాలం పొడిగింపు

### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వేముల



హైదరాబాద్: సీఎం కేసిఆర్ గారి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా ఆరుట్ల రాజేశ్వర్(ఎల్ఎంబి) పదవికాలం పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన 2సంవత్సరాలు పదవిలో కొనసాగనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని ఎల్ఎంబి రాజేశ్వర్ సెక్రటేరియట్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీఎం కేసిఆర్ గారు మీ మీద ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పనిచేయాలని అన్నారు.



**పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని విధులు నిర్వహిస్తున్న 425 మంది పోలీసులు శాఖ సిబ్బంది పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు 4 లక్షల రూపాయలు సొంత నిధులతో అందించిన రైన్ కోట్లను పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ రమణ కుమార్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రజాపతి వీధులు కార్యకర్తలు - పటాన్చెరు (వాయిస్ టుడే )**



## కమలానగర్‌లో అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

పీర్జాదిగూడ, జులై 31 (వాయిస్ టుడే ): పిజ్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని కమల నగర్ లో గల ఒకటవ డివిజన్లో యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మేయర్ జక్క వెంకట్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ యూత్ అసోసియేషన్ల సేవలు, పనితీరు సమాజానికి ఎంతో అవసరమని కొని ఆడి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్యామల శ్రీనివాస్, కేతవత్ రామ్ నాయక్, నితిన్, వెంకటేష్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## వరద బాధితలకు గ్రామాలలో హెల్త్ క్యాంప్

అశ్వాపురం, జులై 31(వాయిస్ టుడే న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామమైన నెల్లిపాక గ్రామంలో సోమవారం మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకువలసిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూకాచి చల్లర్చిన నీటిని మాత్రమే తీసుకోవాలని, పరిసర ప్రాంతాలలో దోమలు పెరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వాటి వలన మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎచ్ఓ కాంతమ్మ, హెల్త్ సూపర్ వైజర్ శకుంతల, ఏఎన్ఎమ్ భవాని, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, కిరణ్ కుమార్, బ్రిడింగ్ చకర్, సతీష్, ఆశ చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నవాబుపేటలో ఆలయాల్లో రెండు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి,కోదండ రామచంద్రస్వామి, నాగలింగేశ్వర స్వామి ఆలయల్లో అధిక శ్రావణమాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పరంకుశ వెంకట రామకృష్ణ శర్మ తెలిపారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా చండీ సాహిత రాజ్యశ్యామల హెూమ కార్యక్రమం రుద్రాభిషేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బుధవారం భోగ శ్రీనివాసమూర్తికి అభిషేకంతో పాటు సుదర్శన యాగం కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రావణమాసంలో ఆలయాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తే ఎంతో పుణ్యం వస్తుందని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అవుతూనే తీర్థప్రసాదాల స్వీకరించాలని వారు కోరారు.

## టాటా మ్యాజిక్ బైక్ ఢీకొని వ్యక్తి మృతి

అశ్వాపురం, జులై 31:(వాయిస్ టుడే న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మిట్టగుడెం గ్రామ పంచాయతీ గోపాలపురం గ్రామంలో సోమవారం రాత్రి మణుగూరు కొత్తగూడెం ప్రధాన రహదారిపై బైక్ టాటా మ్యాజిక్ ఢీ కొని బైక్ పై ప్రయాణిస్తున్న మణుగూరు మండడానికి చెందిన ధర్మసోత్ రాజేష్(28) అనే వ్యక్తి మృతి చెందాడు. ఇతను మణుగూరు మండలం పద్మగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిసింది. సంఘటన స్థలానికి అశ్వాపురం పోలీసులు చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదాన్ని గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కలెక్టర్‌ను కలిసిన సీడబ్లూసీ అధికారులు

కరీంనగర్ జూలై 32: కరీంనగర్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. గోపిని బాలల సంక్షేమ సమితి (సీడబ్లూసీ), మహిళా శిశు సంక్షేమ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ బాల సదనం, పిల్లలకు సంబంధించిన హెరీమ్స్, ఐసీపీస్, చైల్డ్ లైన్ 1098, సఖి, ఆపరేషన్ ముస్కాన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి (సీడబ్లూసీ) చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సధ్యరాణి, సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, రాధ, అర్చన, విజయ్, డీసీపీఓ శాంత, చైల్డ్ లైన్ 1098 కో ఆర్డినేటర్ సంపత్, ఐసీపీస్ ఔట్రీచ్ వర్కర్ రమేష్, డాటా ఎంట్రీ ఆపరేటర్ కిషోర్, చైల్డ్ లైన్ 1098 టీం సాయికిరణ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి : జిల్లా కలెక్టర్ బి. గోపి

కరీంనగర్ జూలై 31(వాయిస్ టుడే,)జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 210 ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి 71 పోస్టులు మంజూరు

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూలై 31, సిద్దిపేట జిల్లా దుబ్బాక నేడు జరిగిన క్యాబినెట్ ఆమోదం తెలిపిన రాష్ట్ర మంత్రి వర్గం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా క్యాబినెట్ ఆమోదం వంద పడకలకు సరిగా 71 పోస్టులు మంజూరు సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపిన మంత్రి హరీష్ రావు సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి 71 పోస్టులు మంజూరు చేస్తూ సోమవారం జరిగిన క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గతంలో దుబ్బాక ప్రభుత్వం ఆసుపత్రి 30 పడకల ఆస్పత్రి లో సేవలు అందిస్తున్న నేపథ్యంలో మంత్రి హరీష్ రావు గారి చొరవతో ఏరియా ఆసుపత్రి అఫ్ గ్రేట్ చేస్తూ 100 పడకలతో నూతనంగా ఆసుపత్రిని నిర్మించి ప్రారంభం అయింది. దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. వంద పడకల ఆసుపత్రికి సరిపడ 71 పోస్టులు నేడు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనితో దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందరూ ఉన్నాయి దుబ్బాక నియోజకవర్గం ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే అందించాలని లక్ష్యంతో పోస్టులను భర్తీ చేయనున్నారు ఇప్పటికే వంద పడకల ఆసుపత్రిగా సేవలు ఐదు పడకలతో డయాలసిస్ సేవలు కూడా దుబ్బాక ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి సీఎం కేసీఆర్ నాయకత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వేద రంగానికి పెద్దపీట వేస్తున్న సీఎం కేసీఆర్ సీఎం కేసీఆర్‌కి ధన్యవాదాలు మంత్రి హరీష్ రావు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వైద్య రంగానికి పెద్దపీట వేశారని వైద్య రంగంలో గొప్ప విప్లవాత్మక మార్పులు తెచ్చారని మంత్రి హరీష్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి 71 పోస్టులు మంజూరు అయ్యాయి అన్నారు. ఈ పోస్టుల భర్తీతో ప్రజలకు పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందరూ ఉన్నాయని పేర్కొన్నారు. పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపిన సీఎం కేసీఆర్ క్యాబినెట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. సేమ్ కేసీఆర్ మంత్రి హరీష్ రావుకి ధన్యవాదములు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక ప్రజలకు మరింత వైద్య సేవలు అందించడానికి 71 పోస్టులను నేడు కేబినెట్లో ఆమోదం తెలిపిన సెం కెసిఆర్ గారికి మంత్రి హరీష్ రావుకి దుబ్బాక ప్రజల పక్షాన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



## తహసిల్దార్‌కు వినతిపత్రం

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై31(వాయిస్ టుడే): పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో బస్సు డిపో పేదలకు డబుల్ బెడ్ రూంలు వెంటనే లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూములు కట్టి ఇవ్వాలి,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అంది ఇవ్వాలని సుల్తానాబాద్ మండలానికి సరియైన రహదారులను నిర్మించాలి,ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్షల నిమిత్తం పోస్టుమార్టం సదుపాయం ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్వర్యంలో సుల్తానాబాద్ తహశీల్దార్ యాకయ్య కు బిజెపి నాయకులు పలు సమస్యలను వివరిస్తూ తహసిల్దార్ కి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లా ఏర్పడి తొమ్మిది ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకు పెద్దపల్లికి బస్సు డిపో ఏర్పాటు చేయకపోవడం పై అసహనం వ్యక్తం చేస్తు పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో బస్సు డిపోను చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మాణం చేసి ఇస్తాము అని బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల హామీగా ప్రకటించి అధికారంలోకి వచ్చి ఏళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని అని ఎద్దేవా చేశారు సుల్తానాబాద్ మండలంలోని రహదారులు చెడి పోయి అధ్వనంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. తక్షణమే నాణ్యమైన రహదారులను నిర్మించాలి అని డిమాండ్ చేస్తూ, బిజెపి నాయకులు సుల్తానాబాద్ తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ బిజెపి నాయకులు గజభింకర్ పవన్. బుర్ర సతీష్ గౌడ్. భూసారపు శ్రీనివాస్. ధరాడే శ్యామ్. సిలివేరి కొమురయ్య. గోస్గుల రవీందర్, కట్టగోని సాయిచరణ్. పోచంపల్లి ఈశ్వర్. శ్రీనివాస్. మహేష్. తిరుపతి పాల్గొన్నారు.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్పకు ఘనంగా బోనాలు

బోడుప్పల్ జులై 31 (వాయిస్ టుడే): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో ఆదివారం రోజున కురుమ, గొల్ల, బీరప్ప దేవాలయం లో మొదటిసారి డోల్ల తో ఒగ్గు పాటలతో బోనాలు తో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బోనాల సంబరాలు చేసుకున్నారు. తర్వాత పసర్ పండుగ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ వాసూరి ఉప్పలయ్య, సారే కురుమ, బొమ్మెర మధు, పెద్ద గొల్ల మధు, జెన్న.ధర్మయ్య కురుమ, బండ బీరయ్య, యువ నాయకులు జెన్న.రాజు, జోగు మల్లయ్య, కెమిడి రాములు, మరాఠీ వెంకటేష్, బండ శ్రీశైలం, వాసురి చిన్న యాదగిరి, మాల్ల కిష్టయ్య, సానిక శేశి, దయ్యాల మహేష్, వాసురి రాము,జెన్న నాగరాజు, బండ శివ, సిద్దు లింగం, బొమ్మెర పరశురాం, నకిర్త సోమన్న, కురుమ సంఘం నాయకులు, యువ నాయకులు మహిళ సోదరిమణులు పాల్గొన్నారు.




## బైంసా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షిందే ఆనందరావు పటేల్ ఆధ్వర్యంలో భారీగా చేరికలు

అదిలాబాద్ : నిర్మల్ జిల్లా బైంసా మండలంలో ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిందే ఆనంద్ రావు పటేల్ గారి ఆధ్వర్యంలో కుబీర్ మండల్ హల్దా గ్రామ యువకులు 15 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరికలు అవ్వడం జరిగింది కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ఆధరణ పెరిగిపోతుందని, విభజించు పాలించు అనే విధానాన్ని తిరస్కరించి రాష్ట్రలో బిఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలనకు చారమీగతం పడే సమయం ఆసన్నమైంది అని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజల్లో ఎప్పటికీ అప్పుడు ఎండా గట్టుతం అని ఆనందరావు పటేల్ అన్నారు ఈ కార్యక్రమంలో బైంసా టౌన్ ప్రెసిడెంట్ భూమన్న గారు బైంసా మండల్ బైంసా మండల్ ప్రెసిడెంట్ రామేశ్వర్ గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అహ్మద్ గారు తనూరు మండల్ వైస్ ప్రెసిడెంట్ భగవాన్ బైంసా మండల్ వైస్ ప్రెసిడెంట్ సాయినాథ్ పటేల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ్నాథ్ నాయక్ మారేరో దిలీప్ రవి పోతన్న భూమేష్ సందీ పాల్గొన్నారు.

## దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం

### ఆగస్టు 1న సదరం స్లాట్ బుకింగ్..... డి.ఆర్.డి.ఓ. - వి. శ్రీధర్

గోదావరిఖని, జూలై -31 (వాయిస్ టుడే) దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఆగస్టు 1న మంగళవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్నవారు ఆగస్టు 3, 17 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ ల కొరకు, దృష్టి లోపం ఉన్నవారు ఆగస్టు 10 నాటి స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఆగస్టు 14వ తేదీ స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు ఆగస్టు 24 నాటి స్లాట్ నమోదు కొరకు ఆగస్టు 1న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం

బోడుప్పల్, జులై 31 (వాయిస్ టుడే ): ఈ రోజు ఉదయం క్రాంతి కాలనీ లోని శ్రీ కొండపోచమ్మ గుడిలో అభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 1 వార్డు కార్పొరేటర్, బింగి జంగయ్య యాదవ్ ప్రారంభించడం జరిగింది. ఇందులో నాయకులు మల్లేష్ యాదవ్,యోగేష్ యాదవ్, క్రిష్ణ గౌడ్,నరేందర్, క్రిష్ణమూర్తి, సతీష్ కురుమ,శ్రీహరి,ఠాగూర్ నాయక్, శంకర్ నాయక్ పాల్గొనడం జరిగింది. ఇ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ ఎలాంటి ఖర్చులేకుండా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న అభయ హాస్పిటల్ సేవలను క్రాంతి కాలనీ ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలి చెప్పడం జరిగింది.